neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 03 ఆదివారం, మే 2026 సంపుటి : 15 సంచిక :358 పేజీలు 12 వెల : 5/-

## రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు, బీఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. హరీశ్‌రావు సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో పలువ్ చాలా చక్కగా నిర్మించారని తెలిపారు. ఒకప్పుడు గజ్వేల్‌లో మూగజీవాల దగ్గరకు వస్తున్నారని చెప్పుకొచ్చారు. జీవాలకు నట్టల మందు కూడా ఇవ్వడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చేతకావట్లేదని సెటైర్లు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో భూముల ధరలకు రెక్కలు రాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూములను కోనేవారు, చూసేవారు లేరని హరీశ్‌రావు విమర్శించారు.

## ఉద్యోగుల సంక్షేమానిక కట్టుబడి ఉన్నాం...

- రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 6వేల కోట్లు చెల్లింపు
- జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులను అందిస్తాం
- ఉద్యోగ సంఘాలతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మే2నీలగిరి వార్త

వంద రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం రూ. 6వేల కోట్లు చెల్లిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నిధుల ఖర్చు ప్రాధాన్యతలు ఉద్యోగులే నిర్ణయిస్తారని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం మరోమారు భరోసా ఇచ్చారు. ఈ మేరకు సంఘాల నాయకులతోశనివారం సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు పలు హామీలు ఇచ్చారు. పీఆర్సీపై తక్షణమే రిపోర్టు అందించాలని అధికారుల కమిటీని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రిపోర్టు ఆధారంగా పీఆర్సీపై నిర్ణయం తీసుకుంటామని రేవంత్ భరోసా ఇచ్చారు. జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులనూ ఉద్యోగులకు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ రెండు నెలలకోసారి గుర్తింపు సంఘాలు సమావేశమై సమస్యలపై ప్రభుత్వానికి రిపోర్టు అందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రకటించినా ఉద్యోగులు భుజాన వేసుకుని పని చేశారని ప్రశంసించారు. వారి సహకారంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయగలుగుతున్నామని కొనియాడారు.

## లేహ్‌లో బుద్ధుని అవశేషాల ప్రదర్శన

- ప్రదర్శనను ప్రారంభించిన అమిత్ షా

జమ్మూ,మే2(నీలగిరి వార్త



క్రీస్తు పూర్వానికి చెందిన గౌతమ బుద్ధుని పవిత్ర భౌతిక అవశేషాలు... ప్రజల సందర్శనార్థం లద్దాఖ్‌లో కొలువుదీరాయి. ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రస్తుత సిద్దార్థనగర్ ప్రాంతంలో నేపాల్ సరిహద్దుకు సమీపంలో 1898లో లభించిన తథాగత బుద్ధుని అవశేషాలను ఇటీవల లేహ్ ప్రాంతానికి తరలించారు. ఈ బుద్ధ అవశేషాలను విలియమ్ క్లాక్స్‌టన్ పెప్పె అనే బ్రిటిష్ జమీందారు ఒక పురాతన స్తూపంలో కనుగొన్నాడు. అవశేషాల్లో అస్థికలతోపాటు 1500 విలువైన రాళ్లు, బంగారు ఆభరణాలు కూడా ఉన్నాయి. వీటిని గత సంవత్సరం భారత్‌కు అందజేశారు. తాజాగా లేహ్ ప్రాంతంలోని జీవేత్సల్‌లో 2569వ బుద్ధ పూర్ణిమ సంబరాల సందర్భంగా ఈ అవశేషాల ప్రదర్శనను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం ప్రారంభించారు.



## 200 సీట్లలో గెలవబోతున్నాం

- ఎగ్జిట్ పోల్స్ నమ్మబోమన్న మమత

కోల్‌కతా,మే2నీలగిరి వార్త:

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. ఈనెల 4న కౌంటింగ్ జరుగనుండటంతో కౌంటింగ్ ఏజెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారంనాడు ఆమె మాట్లాడారు. '200కు పైగా సీట్లతో మనం గెలవబోతున్నాం' అని ఈ సందర్భంగా మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు.

...మిగతా 2 లో...


## సిబ్బంది, ప్రయాణకులతో మర్యాదగా ఉండాలి

- వేధింపులకు గురిచేయడం సరికాదు
- ఆర్టీసీ అధికారులకు మంత్రి పొన్నం హితవు

హైదరాబాద్,మే2నీలగిరి వార్త

కిందిస్థాయి ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ అధికారులు సానుకూలంగా ఉండాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.





## ప్రజలకు విద్య, వైద్యం కోసం ప్రత్యేక దృష్టి...

- సర్వోదయ తెలంగాణ కోసం పాంచజన్యం పూరించాం
- అన్ని వర్గాల ప్రజల సంక్షేమం లక్ష్యంగా పోరాటం
- ప్రతి అంశంపైనా స్పష్టమైన విధానంతో సాగుతాం
- మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కవిత

హైదరాబాద్,మే2నీలగిరి వార్త

తెలంగాణ రక్షణసేన ఐదు అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుందని కల్వకుంట్ల కవిత అన్నారు. పాంచజన్యం పూరించామని, ఇక విజయపథంలోకి దూసుకు పోతామని అన్నారు. సర్వోదయ తెలంగాణ లక్ష్యంగా పోరాటం చేస్తామని అన్నారు. ఎంత పెద్ద ఆరోగ్య సమస్య వచ్చినా.. పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కవిత మాట్లాడారు. పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ధాన్యం కొనుగోళ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజులతరబడి పడిగాపులు కాస్తున్నారు. ధాన్యం కుప్పల పైనే ప్రాణాలు విడుస్తున్నారు.

## ఉత్తమ్ కెసిఆర్ కోవర్ట్

- పౌరసరఫరాలో అత్యంత అవినీతి
- నిజామాబాద్ ఎంపి అర్వింద్ ఆరోపణలు

హైదరాబాద్,మే2(నీలగిరి వార్త

కాంగ్రెస్ నేతలకు ఎంపీ ధర్మపురి అర్వింద్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. దేశవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరగడానికి కారణం తెలియక రాహుల్‌గాంధీ పిల్ల చేష్టలు చేస్తున్నారని మండిపడ్డారు. చెప్పులు, దుస్తులు సరిగా వేసుకోవడానికి రాని వ్యక్తి దేశంలో ప్రధాన విపక్ష పార్టీ లీడర్ అనుకోవడానికి సిగ్గుగా ఉందన్నారు.

## ఉస్మానియా మార్చురీ వద్ద మృతులకు నివాళి

- సిరిసిల్ల వాసుల మృతిపైకెటిఆర్ సంతాపం

హైదరాబాద్,మే2నీలగిరి వార్త

శంషాబాద్ వద్ద ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆరుగురు సిరిసిల్ల వాసుల పార్థివ దేహాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళు లర్పించారు.







## కాంట్రాక్టర్లను బెదిరిస్తున్న కెటిఆర్, హరీష్

- కాంగ్రెస్ ఎమ్మెల్సీలు బల్మూరి, అద్దంకిల ఆరోపణలు

హైదరాబాద్,మే2నీలగిరి వార్త

హ్యామ్‌రోడ్లకు టెండర్లు వేసిన వారిని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు ఫోన్ చేసి బెదిరిస్తున్నారని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ ఆరోపించారు. కాంట్రాక్టర్లను బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు దండుకుంటున్నారని చెప్పారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావట్లేదని చెప్పారు. కోవాలని చూస్తున్నారని మండి పడ్డారు. కేటీఆర్, హరీశ్‌రావు బ్లాక్‌మె యిల్‌కు బ్రాండ్ అంబాసిడర్లు అని వ్యాఖ్యానించారు. రాజకీయ అస్తిత్వం కోసమే వారిద్దరు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఆక్షేపించారు.

## రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం

సిద్దిపేట,మే2నీలగిరి వార్త :

రైతన్నల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం రుణమాఫీ చారాణ చేసి.. బారాణ ఎగ్గొట్టిందని ఎద్దేవా చేశారు.

## ఓట్ల లెక్కంపులో ఇసి మరో కీలక నిర్ణయం

- అదనపు పరిశీలకులను నియమస్తూ ఆదేశాలు

కోల్‌కతా,మే2నీలగిరి వార్త

ఓట్ల లెక్కింపు తేదీ సమీపిస్తున్న వేళ పశ్చిమ బెంగాల్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎన్నికల సంఘం అదనపు పరిశీలకులను మోహరించింది.

# దేవరకొండ ఎల్ఐసి కార్యాలయంలో మేడే సంబరాలు

## యూనియన్ జెండాను ఎగరవేసిన ఐసీఈయు అధ్యక్షుడు జోగు ఆంజనేయులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎల్ఐసి కార్యాలయంలో మేడే సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎల్ఐసి కార్యాలయంలో శుక్రవారం యూనియన్ జండాను ఐసీఈయు అధ్యక్షుడు జోగు ఆంజనేయులు ఎగరవేయగా మే డే సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినాల కోసం కార్మికులు చేసిన నిరసనలో పోలీసులు కాల్పులు జరపగా వందలాది కార్మికులు మృతి చెందారని ఆ సంఘటనకు చిహ్నంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం గా చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంధ్యా రాణి, నరసింహ, ఫహీమ్, రాము, సతీష్, గణేష్, సాయి సిఐటియు జిల్లా కార్యదర్శి నల్ల వెంకటయ్య ,సిఐటియు నాయకుడు ఎం. పర్వత రెడ్డి, ఓ .యాదగిరి, బిజిలి లింగయ్య, తదితరులు పాల్గొని కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.




# దేవరకొండ మున్సిపల్ కమిషనర్ గా ఎం . రామదుర్గారెడ్డి

## పదవి బాధ్యతలు స్వీకరించిన కమిషనర్

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణ మున్సిపల్ నూతన కమిషనర్ గా ఎం. రామ దుర్గారెడ్డి శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా కల్లూరు మున్సిపాలిటీ నుండి బదిలీపై దేవరకొండకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ పూర్ణచందర్ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా కమిషనర్ రామదుర్గా రెడ్డి మాట్లాడుతూ దేవరకొండ పట్టణ అభివృద్ధికి మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్ల కోఆప్షన్ సభ్యులతో కలిసి కృషి చేస్తానని తెలిపారు.

# అడిషనల్ కలెక్టర్ సీతారామ రావు పదవి విరమణ సన్మాన కార్యక్రమం

## ఘనంగా సన్మానించిన ఉద్యోగులు, నాయకులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:**


సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గా పనిచేసి ఏప్రిల్ 30 తారీఖున ఉద్యోగ విరమణ చేసిన కొలనుపాక సీతారామారావు సన్మాన కార్యక్రమం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు నాయకులు పాల్గొన్నారు. సీతారామ రావు దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు, గోల్డ్ మెడలిస్టు డాక్టర్ కృష్ణ బంటు రాసిన ఉద్యోగ విరమణ సన్మాన పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆవిష్కరించారు. అనంతరం సన్మాన పత్రము చదవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చకిలం రాజేశ్వరరావు, పలువురు ఎమ్మార్వోలు, అదికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




# ప్రజల సమస్యల పరిష్కార దిశకు ప్రభుత్వం మరొక ముందడుగు వేసింది

## ఆర్డీవో రమణారెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**



ప్రజల సమస్యల పరిష్కార దిశకు ప్రభుత్వం మరొక ముందడుగు వేసింది. ఇప్పటివరకు జిల్లా కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించేది ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో డివిజన్ కేంద్రాలలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి తెలిపారు. ఈనెల 4 నుండి ఆర్డీవో కార్యాలయంలో ప్రతి సోమవారము ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం వరకు డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమము నిర్వహించ నున్నట్లు తెలిపారు., ఇట్టి కార్యక్రమము నందు డివిజన్ స్థాయి అధికారులు హాజరవుతారు కావున ప్రజలు తమ సమస్యలను దేవరకొండ డివిజన్ స్థాయి ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# ముప్పై ఏళ్ల ముచ్చట: ఘనంగా తెల్లబల్లి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**

ఒకప్పుడు అదే పాఠశాల గదుల్లో కలిసి ఆడుకున్న స్నేహితులు, ఒకే బెంచీపై కూర్చుని పాఠాలు విన్న మిత్రులు దాదాపు 28 ఏళ్ల తర్వాత మళ్ళీ ఒక్కటయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , తెల్లబల్లి నందు 1997-1998 ఎస్.ఎస్.సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక వేడుక శనివారం అత్యంత కోలాహలంగా జరిగింది.

గుర్తుకొస్తున్నాయి ఆ జ్ఞాపకాలు...?చదువు పూర్తయి వివిధ రంగాల్లో స్థిరపడిన మిత్రులంతా 'ఆత్మీయ కలయిక' పేరుతో ఒకే చోట చేరారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ, ఒకరినొకరు ఆలింగనం చేసుకుని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 28 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కలిసిన ఆనందంలో చాలామంది ఉద్వేగానికి లోనయ్యారు.

?వేడుక విశేషాలు:?జ్ఞాపకార్థ బహుమతులు: ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నాటి మిత్రులకు గుర్తుగా మెమెంటోలను (జ్ఞాపకాలను) అందజేశారు.

?గురువందనం: తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ?సాంస్కృతిక కార్యక్రమాలు: చిన్ననాటి ఆటపాటలతో రోజంతా సందడిగా గడిపారు.?పదేళ్ల ప్రాయంలో మొదలైన స్నేహం, పాతికేళ్లు దాటినా నేటికీ అలాగే ఉండటం పట్ల పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా ఇలాగే కలుస్తూ, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో 1997-98 బ్యాచ్ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అధికారులు అంకిత భావంతో పనిచేయాలి.

## మునుగోడు నియోజకవర్గంలో ఫార్మా కంపెనీలకు అనుమతులు ఇవ్వొద్దు

## గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలి

## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి పాలన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి మే 2 :**

వేసవి కాలంను దృష్టిలో పెట్టుకొని మునుగోడు నియోజవర్గంలోని ఏ ఒక్క గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు జాగ్రతలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని ఎమ్మెల్సీ నీలి కంటి సత్యం ప్రజా ప్రతినిధులకు, అదికారులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళాక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మునుగోడు నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం చండూరులో జరిగింది. ఈ సమావేశానికి మునుగోడు నియోజకవర్గం ప్రత్యేక అధికారి చండూరు ఆర్డీఓ వందనపు శ్రీదేవి అధ్యతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మునుగోడు నియోజవర్గంలోని ఏడు మండలాల కు సంబందించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరైయ్యారు.ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచణ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామ చంచాయితీలో గ్రామ సర్పంచ్ పంచాయితీ కార్యదర్శులు, మున్సిపాలిటీలలో కమీషనర్, చైర్మన్ కౌన్సిలర్లు ప్రజా సమస్యల పట్ల అంకిత భావంతో పనిచేయాలని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు, ఇల్లు లేని పేద వాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే విధంగా చూడాలని పేర్కొన్నారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రేస్ పాలనలో ప్రజలకు కావలసిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, రైతు బరోసా, మహాలక్ష్మి పథకాలతో ప్రజా పాలన అందింస్తుందని అన్నారు. మునుగోడు నియోజకవర్గం ఫ్లోరైడ్ పీడిత ప్రాంతం కాబట్టి ప్రజలకు ప్రతిరోజు మిషన్ భగీరథతో త్రాగునీరును అందించాలని అధికారును ఆదేశించారు.. ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని గట్టుప్పల , వెల్మకన్నె లో ఫార్మా కంపెనీల ఏర్పాటుకు ఎట్టి సరిస్థితుల్లో అనుమతులు ఇవ్వొద్దని అధికారులకు సూచించారు.. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీగా నేను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుటకు అధికారులు, ప్రజా ప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీఓ వందనపు శ్రీదేవి, చండూరు జిల్లా పంచాయితీ అధికారి, ఎంపిడిఓ బండారు యాదగిరి, తహసీల్దార్ రమాకాంత్ శర్మ, చండూరు మున్సిపాలిటీ చైర్మన్ మల్లేశం, నియోజకవర్గంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

?



# నాయకుడిగా కాదు సేవకుడిగా వస్తున్న:



## ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి మే 2 :**

నాయకుడిగా కాకుండా సేవకుడిగా మీ ముందుకు వస్తున్నానని ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు. మే డే ని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీ, మునుగోడు, నాంపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల్ మండలాల గ్రామపంచాయతీ కార్మికులకు నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల పరిధిలోని తాస్కానిగూడెం గోకుల్ ఫంక్షన్ హాల్లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొని ఆయన మాట్లాడుతూ..మే 1 న మే డే వేడుకలను ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకుంటారని, 145 సంవత్సరాలకు పూర్వం చికాగో నగరంలో కార్మికులు 8 గంటలు పని చేయాలని కోరుతూ ఉద్యమించారని, ఆ సందర్భంలో కార్మికులపై చేసిన దాడి లో రక్తం చిందిన సందర్భాలకు గుర్తుగా మే ఒకటో తేదీన కార్మిక దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారని తెలిపారు. మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు గత 7 నెలల నుండి జీతాలు రావడంలేదని, మహిళా సంఘం కట్టడానికి, ఇంట్లో తినడానికి సరుకులకు తెచ్చుకోవడానికి పైసలు లేకుండా ఇబ్బంది అవుతుందని వారి ఆవేదన భాస్కర్ ముందు వెల్లబుచ్చారు. మా తల్లిదండ్రులు, మేము మీలాగే అన్ని పనులు చేశామని, ఎన్నో బాధలు కష్టాలు అనుభవించి పట్టుదలతో పేదరికం జయించి చిన్న చిన్న పనులు చేసుకుంటూ ఈ స్థాయికి వచ్చానని ఈ సందర్భంగా కార్మికులను చూసి ఆవేదన చెందారు. ప్రభుత్వానికి నెల రోజులు గడువు ఇచ్చి అప్పటికి జీతాలు చెల్లించకపోతే, ప్రభుత్వం దిగివచ్చి జీతాలు చెల్లించేంతవరకు చండూరు మండల కేంద్రంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల కార్మికులతో ధర్నా, నిరాహార దీక్షలు నిర్వహిద్దామని దానికి నా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. మునుగోడుకు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, మన తాతల తండ్రుల కాలం నుంచి నీళ్ల కోసం ఎప్పుడు పోరాడుతూనే ఉన్నామని పేర్కొన్నారు. మన నీరు- మన హక్కు-మన పోరాటం పేరుతో దిండి ఎత్తిపోతల పథకం శివన్నగూడెం రిజర్వాయర్ పూర్తి చేయాలని ప్రజల, రైతుల పక్షాన పోరాడుతున్నానని దీనికి మీరందరూ వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులకు చీరలు, పురుష కార్మికులకు ఒక జత బట్టలు పెట్టి సన్మానించడం జరిగింది. అనంతరం కార్మికుల అందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు ఇరగదిండ్ల అశోక్, చండూరు బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, చండూరు మున్సిపల్ కౌన్సిలర్ కొండ్రెడ్డి మధు, సర్పంచులు పడమటి తాళ్ల సర్పంచ్ గాలింక రాంబాబు, దామర సర్పంచ్ సహదేవులు, సిఐటియు నాయకులు వరికుప్పల ముత్యాలు, పుట్టపాక ఉప సర్పంచ్ కిరణ్, కత్తుల లక్ష్మయ్య, కావలి యాదగిరి, వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఈఎల్వి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

?




# మంథనిలో విజయవంతంగా ముగిసిన సూపర్ సమ్మర్ క్యాంప్

## -70 మంది విద్యార్థులకు ఏఐ, రోబోటిక్స్ పైన శిక్షణ అందించిన టి-ఫైబర్

**మంథని ప్రతినిధి, నీలగిరి వార్త , మే 02:**

మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏప్రిల్ 27నుండి టి-ఫైబర్ ఆధ్వర్యంలో ప్రారంభమైన సూపర్ సమ్మర్ క్యాంపు శనివారం ధ్రువీకరణ పత్రాల ప్రధానంతో ముగిసింది. గత వారం నుండి పాఠశాలలో 70 మంది విద్యార్థులకు రెండు బ్యాచ్ లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , రోబోటిక్స్ పైన శిక్షణ అందించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఎలా వినియోగించుకోవాలి, రోబోటిక్స్ తయారీ, ప్రోగ్రామింగ్, సెన్సార్ లాంటి వివిధ అంశాలపై టి ఫైబర్ ప్రతినిధులు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని టి ఫైబర్ ప్రతినిధులు తెలియజేశారు. విద్యార్థులకు వేసవి కాలంలో ఈ శిక్షణను ఏర్పాటు చేసినందుకు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుదాడి శుమలత, టీ ఫైబర్, సూపర్ టీచర్ ప్రతినిధులు రాహుల్, వరుణ్, ధీరజ్, రామస్వామి, రమ్య, ఝాన్సీ, మనోజ్, పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ స్వీయ జనగణన నమోదు చేసుకోవాలి.





## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి.మే 02,

నీలగిరి వార్త

స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏప్రిల్ 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు జరుగనున్న స్వీయ జనగణన కార్యక్రమంపై శని వారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... స్వీయ జనగ ణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి అన్ని శాఖల వారీగా లక్ష్యాలను కేటాయించాలని అధికా రులను ఆదేశించారు. నమోదుకు https:// se.census.gov.in లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర శాఖల సిబ్బంది, ప్రజలు నమోదు చేసు కోవాలని సూచించారు. స్వీయ గణన చేయడం వల్ల జనాభా గణన సుల భతరం అవుతుందని తెలిపారు. జిల్లా లోని ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.మే 11 తరువాత ఇంటికి వచ్చే గణన అధికారికి సెల్ఫ్ ఎన్యూమ రేషన్ ఐడి చూపిస్తే అప్రూవ్ చేస్తారని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సీపీఓ జవహర్, ఆర్డిఓ హరికృష్ణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నీలగిరి వార్త ఎడిటర్ కు మాతృ వియోగం పలువురి సంతాపం

## ఆమె పాడిన బతుకమ్మ పాటలను గుర్తు.చేసుకున్నారు

## పలువురు నేతల సంతాపం

గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి, మే 2



నీలగిరి వార్త దినపత్రిక ఎడిటర్ గుంటోజు విష్ణుమూర్తి మాతృమూర్తి యాదగిరమ్మ (78) గుండెపోటుతో శు క్రవారం ఉదయం తమ నివాసమైన గట్టుపల్ మండలం తేరటుపల్లి గ్రామంలోని తమ నివాసంలో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామంలోని మహిళలు, ప్రజా ప్రతినిధులు పలువురు రాజకీయ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. భక్తి భావాలతో పాటు, తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతిక అయినా బతుకమ్మ పండుగ సందర్భంగా ఆమె పాడిన బతుకమ్మ ఆటపాటలను గుర్తుకు తెచ్చుకొని మహిళలు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె మృతి తీరని లోటని భావించారు. సంతాపం వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజలు అంత్యక్రియలో పాల్గొన్నారు.

# మే 5న ఉద్యోగుల సామూహిక నిరాహార దీక్షలు





జయశంకర్ భూపాలపల్లి.మే 2,నీలగిరి వార్త

రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఉద్యోగ సంఘాలలు మే నెల 5 మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సామూహిక నిరాహార దీక్షలు చేస్తామని శనివారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు వినతిపత్రం సమర్పించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాల యము లో సామూహిక నిరాహార దీక్ష నల్ల బ్యాడ్జిలతో మే 5 మంగళ వారం సామూహిక నిరాహార దీక్ష ఉదయము 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు టీజీజాక్ పక్షాన కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ గెజిటెడ్ ఉపాధ్యాయ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పెన్షనర్స్ కార్మిక సంఘాల ప్రతినిధు లుమరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.టీజీజాక్ ప్రధానంగా నాలుగు కీలక డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీజీజాక్ కోరింది.ఈ సమావేశంలో చైర్మన్ బరుగు రవి టీజీజాక్ కార్యదర్శి ఏసీఎల్బీ విజయలక్ష్మి, జిల్లా అధికారుల పక్షాన సముదాని, ఆర్ టీ ఓ పి అర్ టి యు జిల్లా అధ్యక్షుడు సుభాకర్ రెడ్డి. కిరణ్ కుమార్, టీపీటీఫ్, సేవనాయక్,డీటీఎఫ్ పక్షాన తిరుపతి టీ ఆర్ టీ ఎఫ్ పక్షాన సతీష్ కుమార్, యు టీ ఎఫ్ పక్షాన రామయ్య, ట్రెస్సా (రెవిన్యూ ) తాసిల్దార్ అసోసియేషన్ పక్షాన శ్రీనివాసులు. టీఎన్జీవో స్ పక్షాన, దశరథ రామ రావు,సురేందర్ రెడ్డి, రాజు కుమార్ ., హెడ్ మాస్టర్ ఉద్యోగుల పక్షాన రవీ ందర్ రెడ్డి, సిపీఎస్ అసోసియేషన్ తర పున భార్గవ్, రిటైర్డ్ ఉద్యోగుల తరపున, కర్ణాకర్ రావు, మెడికల్ ఫోరమ్ పక్షాన మురళీధర్ రెడ్డి, దినేష్ టీఎస్ యుటిఎఫ్ జనరల్ సెక్రెటరీ కుమా రస్వామి టీఎస్పీఆర్టీయూ పక్షాన శ్రీని వాస్, నాలుగవ తరగతి ఉద్యోగుల తర పున శంకరయ్య, మొండయ్య తదితర సంఘాల బాధ్యులు పాల్గొన్నారు

# సందేశాత్మక చిత్రాలు తీయాలి.

కమాన్ పూర్ న్రీలగిరి వార్త ఏప్రిల్ 2.

ప్రజలకు ఉపయోగపడే సందేశాత్మక చిత్రాలను తీయాలి అని కమాన్ పూర్ లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల ఆదర్శనగర్ సానా గార్డెన్లో' ప్రతిఫలం'లఘు చిత్రాన్ని ప్రారంభించారు.తెలంగాణ లైఫ్ సినిమా ఛానల్ లో కుమార్ పటేల్ నిర్మాణ రచన దర్శకత్వంలో నూతన చిత్రం ప్రతిఫలం ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాలు సాన రామకృష్ణారెడ్డి గార్డెన్ లో వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సాన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగకరమైన సినిమాలు తీయాలి అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కళాకారులను పోషించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాకారులు గజెల్లి రాజలింగు, జబ్బర్ ఖాన్, రమాకాంత్, స్వప్న, రజిత , స్వరూప రాణి, అమర్నాథ్, వెంకటేష్ , తిరుపతి పాల్గొని చిత్ర కళాకారులు పాల్గొన్నారు.



# వ్యవసాయం దండగ కాదు పండుగ చేస్తాం





## 30 వేల ఎకరాలకు భూమి హక్కులు లేక రైతుల ఇబ్బందులు

## సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి భూ హక్కు పట్టాలిపిస్తా.

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి.మే 02,

నీలగిరి వార్త

వ్యవసాయం దండగ కాదు పండగ చేస్తూ రైతులకు అండగా నిలబడు తున్నామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాలులో శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో 30 వేల ఎకరాలకు భూమి హక్కులు లేక రైతుల ఇబ్బందులు పడుతున్నారని సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి భూ హక్కు పట్టాలిస్తామని తెలిపారు. సాదా బైనామా భూములకు కూడా పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.రైతులకు పట్టా లిస్తే రైతు కంట ఆనందం వెల్లివి రుస్తుందని పేదలు దున్నుకునే భూము లకు పట్టాలు ఇచ్చేందుకు సీఎం అంగీ కరించారని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని సూచిం చారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్నట్లయితే అటు వాటికి శాశ్వత భవనాలు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజే యాలని సూచి ంచారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అట్టి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకో వాలని ఆయన ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు నిర్వహించుకొని వైద్య సేవలు పొందాలని తెలిపారు. వ్యాధులు వచ్చిన తర్వాత మందులు వాడే దానికంటే ముందుగానే ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చుకొని జాగ్రత్త పడటం మంచిదని సూచించారు.జిల్లా ప్రధాన ఆసుపత్రిలో 12 కోట్లతో ఎమ్మారై, 3.40 కోట్లతో సిటీ స్కాన్, 40 లక్షలతో వెంటి లేటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 165 రకాల పరీక్షలు చేసే పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నూతనంగా క్యాజువాలిటీ నిర్మాణానికి అలాగే 1.90 కోట్లతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.గ్రామాలు మున్సిపాలిటీ అభివృద్ధికి ఆదాయాన్ని సమకూర్చుకొని ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పన పనులు చేపట్టాలని తెలిపారు. అభివృద్ధికి ప్రణాళికలు రూ పొందిం చాలని సూచించారు. 26 కోట్లతో నర్సింగ్ కళాశాల నిర్మిస్తు న్నామని, అలాగే 50 కోట్లతో ఏటీసీ భవనం నిర్మించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 600 ఏటిసి కేంద్రాల నిర్మించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి 70 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో జాబ్ మేళా నిర్వహించి 2,700 మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని రానున్న రోజుల్లో జాబ్ మేళా నిర్వహించి మరి కొంతమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.జిల్లా కేంద్రంలో సింగరేణి సౌజన్యంతో 36 కోర్సుల్లో వృత్తి నైపుణ్యం శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 12వ తేదీన పాఠశాలలు పున ప్రారంభం రోజున విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్ని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు 200 శాతం డైట్ చార్జీలు, 40% కాస్మొటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం పనులు చేపట్టామని, 18 నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు.కొడవటంచ దేవాల యాన్ని మరో యాదగిరిగుట్ట లాగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా



మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దేందుకు జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేయాలని ఆయన స్పష్టం చేశారు. పార్టీలు కచ్చితంగా జిల్లాను అభివృద్ధి చేయాలని అభివృద్ధిలో మనందరం పోటీ పడాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య , అన్ని శాఖల జిల్లా ధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, కౌన్సిలర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.బి

# నీట్ పరీక్షకు -- పకడ్బందీ ఏర్పాట్లు, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: కలెక్టర్ హరిత

ఆసిఫాబాద్, మే 2 న్రీలగిరి వార్త

: ఈ నెల 3వ తేదీన జిల్లా కేంద్రంలోని జనకపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, బాలుర జూనియర్ కళాశాలలో నీట్ పరీక్షకు పూర్తి ఏర్పాట్లు చేశామని కలెక్టర్ కె. హరిత తెలిపారు. 316 మంది అభ్యర్థులు హాజరవుతారని, ఉదయం 11 నుంచి 1.30 వరకు అనుమతి, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు పరీక్ష జరుగుతుందన్నారు. అడ్మిట్ కార్డు, ఒరిజినల్ ఐడీ తప్పనిసరి అని, మొబైల్, వాచ్, ఆభరణాలు, పెన్నులు అనుమతించబోమని స్పష్టం చేశారు. 22 సీసీ కెమెరాలు, వీడియో రికార్డింగ్‌తో పరీక్ష పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.



# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ.

కమాన్ పూర్ న్రీలగిరి వార్త మే 2.

కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు.కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు జరిగే చోటుకు వెళ్లి స్వయంగా వారిని కలిసి ఎండతీవ్రత ఎక్కువ ఉన్న కారణంగా వారి యొక్క సమస్యలను విని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్,వార్డు సభ్యులు లింగస్వామి , మేరుగు కుమార్ , గుంజపడుగు నవీన్ ,పచ్చునూరి రాజ్ కుమార్ , మిట్ట సందీప్ , తూటి రాజు పాల్గొన్నారు మరియు వారికి ఎండ ని దృష్టిలో పెట్టుకొని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది....



# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం..

## పీఎంకే ఫౌండేషన్ మానవతా సేవలు..

**జమ్మికుంటనీలగిరి వార్త మే 2..**

జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన బండారి లచ్చుమ్మ అనారోగ్యంతో మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని కలిగించింది. ఈ నేపథ్యంలో కీర్తిశేషులు పల్లె మొగిలయ్య--కనుకమ్మ పేరుతో నిర్వహిస్తున్న పీఎంకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయం పీఎంకే అధినేత పల్లె ప్రభాకర్--సుజాత గౌడ్, దంపతుల చొరవతో అందించబడింది. ఇలాంటి క్లిష్ట సమయంలో సహాయం అందించి మానవతా విలువలను చాటుతున్న పీఎంకే సంస్థ సేవలను పలువురు గ్రామ ప్రజలు అభినందించారు..



# కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన(హెచ్పివి) వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలి:

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్:

**రామడుగునీలగిరి వార్త**



భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ గారి ఆధ్వ ర్యంలో మండలంలోని ప్రభుత్వ ఆసుప త్రులను శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన(హెచ్పివి) వ్యాక్సిన్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఇప్పటి వరకు రామడుగు (పిహెచ్సి) లో 112 గుండి గోపాలరావుపేట (పిహెచ్సి) లో 59 ఇంజెక్షన్ లు మాత్రమే వేయడం జరిగింది అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య శాఖ నుండి వ్యాక్సిన్ ప్రజలకు ఇచ్చుటకు ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రులు వైద్య అధికారులు వారి సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైనారు తక్షణమే జిల్లా యంత్రాంగం (హెచ్పివి) వ్యాక్సిన్ పైన ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వాక్సిన్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని మేకల ప్రభాకర్ యాదవ్ సూచించారు. మెడికల్ ఆఫీసర్ లు అవగాహన చేయడంలో విఫలం అయిందని అన్నారు. (హెచ్పివి) వాక్సిన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేష్ దళిత మోర్చా మండల అధ్యక్షుడు చంటి జితేందర్ యువ మోర్చా మండల అధ్యక్షుడు దుర్శేటి రమేష్ యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్ యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్ ఉప సర్పంచ్ లు కుమ్మరి అనిల్ సంధపలుకల మహేందర్ బీర్ల వినోద్ మాదం శివ బూత్ అధ్యక్షులు కడారి శ్రీనివాస్ వేముల శ్రీనివాస్ నాయకులు శేవెళ్ల అక్షయ్ పురేళ్ల శేఖర్ వడ్లూరి రాజేందర్ సాయిల్ రాకేష్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు పూర్తి.

**కమాన్ పూర్నీలగిరి వార్త మే 2.**

కమాన్ పూర్ మండలంలో శనివారం ఎస్సీ కార్పొరేషన్ యూనిట్లకు ఇంటర్వ్యూలో పూర్తి అయ్యాయి. మొత్తం 81 దరఖాస్తులు లబ్ధిదారులు చేసుకున్నారు. కమాన్ పూర్ మండలానికి 8 యూనిట్లు ఉండగా 81 మంది ఎలక్ట్రానిక్ వాహనాల వరకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అర్హులైన వారికి సబ్సిడీపై ఎలక్ట్రానిక్ వాహనాలు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో సాదినేని ప్రియాంక తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపీ ఓ సౌమ్య, ఎస్బిఐ బ్యాంక్ అధికారి శివారెడ్డి, కే డి సి సి బ్యాంక్ అధికారి రవీందర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.



# సింగరేణి తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అర్జీ త్రీ, జి.యం.

**నీలగిరి వార్త**

రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-2 ఉపరితల గని ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి తల్లి విగ్రహాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. అలాగే ఆర్జీ ఓసిపి-2 అనే సెల్ఫీ పాయింట్లు ప్రారంభించారు.సింగరేణి తల్లి విగ్రహాన్ని, సెల్ఫీ పాయింట్ ను తయారుచేసిన కందుల శంకరయ్య, వారి టీం సభ్యులను జనరల్ మేనేజర్ సన్మానించి, అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని, అందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని వేసవికాలం తగిన జాగ్రత్త చర్యలను తీసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోటా రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, పిట్ సెక్రటరీలు సురేష్, రామిండ్ల మనోహర్ తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# పెంట్లవెల్లి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి

**నాగర్ కర్నూల్నీలగిరి వార్త**

కొల్లాపూర్ రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని పర్యాటక , సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.నేడు కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెంట్లవెల్లి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న పంటను తరలించేందుకు లారీల కొరత ఉందని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మొక్కజొన్న కొనుగోలు చేసిన వెంటనే రవాణా జరిగేలా చూడాలని, లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చిన వెంటనే తూకం వేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.రైతులు తమ పంటను నిబంధనల ప్రకారం నిర్ణీత తేమ శాతం, నాణ్యత ప్రమాణాలతో కేంద్రాలకు తీసుకురావాలని మంత్రి సూచించారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పెంట్లవెల్లి మండలంలో కేంద్రం ఏర్పాటుతో పరిసర గ్రామాల రైతులకు రవాణా ఖర్చులు తగ్గి, సమయం ఆదా అవుతుందని, దళారుల బెడద లేకుండా రైతులకు మెరుగైన మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.





# 65 అడుగుల పంచశీల ధమ్మ ధ్వజం ప్రదర్శన

**నీలగిరి వార్త, మే 2,2026**

మహాకారుణిక తథాగత్ గౌతమ బుద్ధుని 2570వ జయంతి, త్రిగుణ వైశాఖ పౌర్ణమిని పురస్కరించుకొని వాంకిడిలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. సమతా సైనిక్ దళ్ రాంజీ సక్పాల్ ప్లాటూన్ ఆధ్వర్యంలో జెతవన బుద్ధ విహార్ నుంచి అంబేద్కర్ నగర్, హనుమాన్ మందిర్ చౌరస్తా మీదుగా 65 అడుగుల పంచశీల ధమ్మ ధ్వజంతో ర్యాలీ సాగింది. 'బుద్ధుని మార్గమే ప్రపంచానికి శాంతి' అని నినదించారు. పెద్ద సంఖ్యలో ఉపాసకులు, సమతా సైనిక్ దళ్ మార్షల్స్ పాల్గొన్నారు.



# మొక్కులు చెల్లించుకున్న కౌన్సిలర్ ఫణిందర్

**పెద్దపల్లి ప్రతినిధి,నీలగిరి వార్త**

ధర్మారం మండలంలోని కీలవనపర్తి గ్రామంలో స్వయం భూ లక్ష్మీ నరసింహ స్వామి జాతర మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ కార్పొరేషన్ 17 వార్డ్ సభ్యుడు తోట పనిందర్ స్వామి వారిని దర్శించుకున్నా రు. గత మున్సిపల్ ఎన్నికల లో గెలుపొందిన సందర్భంగా స్వామి వారిని దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించినట్లు పేర్కొన్నారు. అ నంతరం ఆలయ కమిటీ చైర్మన్ పోలుదాసరి సంతోష్, సర్పంచ్ కనకయ్య శాలువతో కౌన్సిలర్ ఫణిందర్ ను సన్మానించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగిలి రాజు, జంగిలి సంతోష్, లైశెట్టి సంతోష్, భాస్కరీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ.

**కమాన్ పూర్ న్రీలగిరి వార్త మే 2.**

కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు.కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు జరిగే చోటుకు వెల్లి స్వయంగా వారిని కలిసి ఎండతీవ్రత ఎక్కువ ఉన్న కారణంగా వారి యొక్క సమస్యలను విని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్,వార్డు సభ్యులు లింగస్వామి , మేరుగు కుమార్ , గుంజపడుగు నవీన్ ,పచ్చునూరి రాజ్ కుమార్ , మిట్ట సందీప్ , తూటి రాజు పాల్గొన్నారు మరియు వారికి ఎండ ని దృష్టిలో పెట్టుకొని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది....



# ఆకలి తీర్చేందుకే అంబలి కేంద్రం.

**కమాన్ పూర్ నీలగిరి వార్త మే 2.**

ప్రజల ఆకలి తీర్చేందుకే నిత్య అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ అన్నారు. శనివారం మాజీ ఎంపిటిసి పిల్లి శేఖర్ తమ తల్లిదండ్రులైన దివంగత పిల్లి నరసమ్మ - రామయ్యల జ్ఞాపకార్థంగా అంబలిని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు వద్ద ప్రజల సౌకర్యార్థం వేసవి లో పూర్తిగా దాతల సహకారంతో అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. చాలామంది దాతలు అంబలి ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తున్నారని వారికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము శ్రీనివాస్, మల్లారపు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




# సీనియర్ జర్నలిస్టుకు సన్మానం.

**కమాన్ పూర్ నీలగిరి వార్త ఏప్రిల్ 2.**

కమాన్ పూర్ మండల సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ ను పలువురు ఘనంగా సన్మానించారు. ఇటీవల ఆయనకు ఘనంగా సన్మానించి చిత్రపటాన్ని బహుక రించారు.. ఇటీవల గోదావరిఖనిలో తార ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంకే రాజేష్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాన్ని అందజేశారు. దీంతో గుండారం గ్రామం చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను శాలువతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు, పిడుగు నరసయ్య, గుండారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్, వార్డు సభ్యుడు దామెర దేవయ్య, కాంగ్రెస్ నాయకులు ముదాం కొమురయ్య ముకుంద శ్రావణ్, వడ్లకొండ శంకరి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు లక్ష్యంగా - మోర శ్రీకాంత్ ముదిరాజ్

### బలరాం నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత గృహ సర్వే

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం" పథకం కింద, బలరాం నగర్ డివిజన్‌లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సమగ్ర గృహ సర్వే నిర్వహించడం జరిగింది.? పార్టీలకు అతీతంగా, అర్హులైన ప్రతి ఇల్లు లేని పేద కుటుంబానికి ఇల్లు కల్పించడమే ప్రధాన లక్ష్యం.? సొంత స్థలం ఉండి ఇల్లు లేని అర్హులైన పేదలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న (ఐదు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ఈ సర్వే చేపట్టడమైనది. ఎలాంటి వివక్ష లేకుండా, నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రభుత్వ సాయం అందేలా చూడటం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైలం ముదిరాజ్ లక్ష్మీపతి నిజపురం శోభన్ బాబు ముదిరాజ్



## మల్కాజిగిరిలో ఘనంగా 'ప్రజా పాలన' కార్యక్రమం

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

ఆనంద్ బాగ్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ఆనంద్ బాగ్ చౌరస్తాలోని బృందావన్ గార్డెన్స్ వేదికగా ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సమావేశానికి మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా విభాగం, యూత్ కాంగ్రెస్, మరియు ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## జగదీశ్వర్ గౌడ్ చే లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్ ల పంపిణీ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శనివారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టి పి సి సి జనరల్ సెక్రటరీ వి.జగదీశ్వర్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి సి ఎం ఆర్ ఎఫ్ పథకం పై మంజూరైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు. అనారోగ్యం, అత్యవసర వైద్యం అవసరం ఉన్న వారికి ప్రత్యేక శ్రద్ధతో వైద్య సేవలు అందించాలనే తపనతో ప్రభుత్వం సి ఎం ఆర్ ఎఫ్ పథకం ను అమలు చేస్తూ సత్వరమే చెక్ లు అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు, లబ్ధిదారులకు అండగా నిలుస్తూ ప్రజా సేవ పట్ల మా నిబద్ధతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం లక్ష్యంతో ప్రతి కుటుంబానికి సంక్షేమం చేరేలా కృషి చేస్తున్నారని తెలిపారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు సి ఎం ఆర్ ఎఫ్ ఒక బలమైన ఆధారంగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటుందని, ముఖ్యంగా సంక్షోభ సమయాల్లో మరింత అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కుటుంబంలో ప్రధాన సభ్యుడు అనారోగ్యానికి గురైతే మొత్తం కుటుంబం ఇబ్బందులు పడుతుందని, అలాంటి సందర్భాల్లో సి ఎం ఆర్ ఎఫ్ ఎంతో కీలక పాత్ర పోషిస్తూ అనేక ప్రాణాలను రక్షించిందని తెలిపారు.



## రామప్రభు ఆధ్వర్యంలో ప్రతీ శనివారశీ అన్నదానం కార్యక్రమం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో మియాపూర్ ఎఫ్ సి ఐ కాలనీలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా అనేక మంది ఆపన్నులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామప్రభు మాట్లాడుతూ, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మహాదానం అని, ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, దయాకర్, నిమ్మల రామకృష్ణ గౌడ్,రాజశేఖర్, గిరి, నాగరాజు, బాబ్జి, జె ఎమ్ శంకర్, ఉమ కిషన్,వెంకటేశ్వర్లు, కృష్ణ, గిరి, దినేష్, శ్రీరామ్ స్థానిక నాయకులు, ట్రస్ట్ సభ్యులు, ఎ ఆర్ పి టీమ్ సభ్యులు మరియు స్వచ్ఛంద సేవకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అన్నార్తులు భోజనం చేసిన అనంతరం రామప్రభు మరియు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం సేవాభావంతో విజయవంతంగా నిర్వహించ బడింది.




## బాటిల్లె అఫ్ బీట్స్ హైదరాబాద్ 2026 కార్యక్రమం లో పాల్గొన్న బోనాల మహేష్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**

శ్రీ సత్య భారతీ కన్వెన్షన్ సెంటర్‌లో రాజేష్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీట్స్ ఆఫ్ బ్యాటిల్ హైదరాబాద్ 2026 కార్యక్రమంలో బోనాల మహేష్ లడ్డా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పోటీలో పాల్గొన్న డ్యాన్సర్లందరినీ మనస్ఫూర్తిగా అభినందించారు. కళాకారులు తమ ప్రతిభతో రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత ఇలాంటి వేదికలను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.




## జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్ కు ఘన సన్మానం..

### దేవస్థానం ఛైర్మెన్ ఇంగిలే రామారావు..

**జమ్మికుంట, నీలగిరి వార్త మే 2..**

శనివారం జమ్మికుంట రూరల్ పోలీస్ స్టేషన్ లో హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీ పై జమ్మికుంట కు వచ్చి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పులి వెంకట్ ను శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఛైర్మెన్ ఇంగిలే రామారావు, మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి రాములవారి ముత్యాల తలంబ్రాలు అందజేసి, స్వామి వారి మేమేంటోను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు, సిఐ ను దేవస్థానంకు రావాల్సిందిగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్, కిరణ్, గోపాల్ రెడ్డి, ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి రాకేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, యూత్ కాంగ్రెస్ నాయకులు కిరణ్, తదితరులు పాల్గొన్నారు..







## అంగరంగ వైభవంగా గౌరెల్లి గుట్టపై శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

- ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఈటల రాజేందర్ హాజరు -- కల్యాణ మండప నిర్మాణానికి హామీ

**అబ్దుల్లాపూర్ మెట్ నీలగిరి వార్త (మే 2)**




ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్మెట్ మండలం, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ నాగోల్ సర్కిల్ కుంట్లూరు డివిజన్ 51 గౌరెల్లి గ్రామంలో గుట్టపై కొలువైన శ్రీ స్వయంభు స్వర్ణగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శనివారం రాత్రి స్వామి వారి జయంతి ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో సేవలందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్వామివారి కళ్యాణానికి పట్టు వస్త్రాలను సమర్పించి, భక్తులతో కలిసి కళ్యాణంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గౌరెల్లి గ్రామంలోని ఈ దేవాలయం వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆలయ కమిటీ ఛైర్మన్ నెల్లూరు రాజు మరియు సభ్యులు స్వామివారి కళ్యాణ మండప నిర్మాణం కోసం కోరడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, వచ్చే ఏడాది కళ్యాణ మహోత్సవం నాటికి మండప నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే తొర్రూరు గ్రామంలో నిర్మించనున్న ఆనంద నిలయం దేవాలయం విషయంలో కొంతమంది రాజకీయ నాయకులు అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. అలాంటి చర్యలను ప్రజలు సమర్థించరని, దేవుని ఆశీస్సులు తనకు ఉన్నంతవరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేయడంతో పాటు, వివీరా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపును నిర్వహించారు. భక్తులు ఈ సేవలను సద్వినియోగం చేసుకున్నారు. స్వామి వారి కళ్యాణం మహోత్సవం ప్రధాన అర్చకులు గోవర్ధనం ప్రవీణ్ గోవర్ధనం నవీన్ కుమార్ చేతుల మీదుగా ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు చామ విజయశేఖర్ రెడ్డి, చామ రాంరెడ్డి, కొత్తపల్లి జైపాల్ రెడ్డి, గ్యారల శ్రీనివాస్ గౌడ్, ముత్యాల రాజశేఖర్, మూల మహేష్ గౌడ్, వేణుగోపాల చారి, పసుల రాజేందర్ ముదిరాజ్, ఆలయ కమిటీ ఛైర్మన్ నెల్లూరు రాజు, వైస్ ఛైర్మన్ చెంచల శ్రీనివాస్,కమిటీ సభ్యులు నీరుడు రాజు, గ్యార దివ్యదాస్,చెట్టిగారి రాజేష్, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొక్కులు చెల్లించుకున్న కౌన్సిలర్ ఫణిందర్

**పెద్దపల్లి ప్రతినిధి, నీలగిరి వార్త**

ధర్మారం మండలంలోని కీలవనపర్తి గ్రామంలో స్వయం భూ లక్ష్మీ నరసింహ స్వామి జాతర మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ కార్పొరేషన్ 17 వార్డ్ సభ్యుడు తోట పనిందర్ స్వామి వారిని దర్శించుకున్నా రు. గత మున్సిపల్ ఎన్నికల లో గెలుపొందిన సందర్భంగా స్వామి వారిని దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించినట్లు పేర్కొన్నారు. అ నంతరం ఆలయ కమిటీ ఛైర్మన్ పోలుదాసరి సంతోష్, సర్పంచ్ కనకయ్య శాలువతో కౌన్సిలర్ ఫణిందర్ ను సన్మానించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగిలి రాజు, జంగిలి సంతోష్, లైశెట్టి సంతోష్, భాస్కరీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు ముంగిట శాస్త్రవేత్తలు

## దామెరలో సాగుకు సరికొత్త మార్గదర్శనం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో శనివారం రైతులకు ఉపయోగపడే విధంగా "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చేపట్టారు రైతుల వద్దకే వెళ్లి శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ తక్కువ యూరియా వినియోగంతోనే మంచి దిగుబడులు సాధ్యమవుతాయని దీని ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు నేల ఆరోగ్యం కూడా కాపాడబడుతుందని వివరించారు అవసరానికి మించిన రసాయనాల వినియోగం ప్రకృతి సమతౌల్యాన్ని దెబ్బతీస్తుందని అందువల్ల నియంత్రితంగా మాత్రమే వాటిని ఉపయోగించాలని సూచించారు పంట మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా నేల సారాన్ని పెంపొందించుకోవచ్చని దీర్ఘకాలంలో రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని తెలిపారు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వరి వంగడాలను ఎంపిక చేసుకుని సాగు చేస్తే ఆర్థికంగా మెరుగైన లాభాలు పొందవచ్చని సూచించారు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి సాధ్యమవుతుందని పేర్కొన్నారు కార్యక్రమంలో పాల్గొన్న రైతులు శాస్త్రవేత్తల సూచనలను ఆసక్తిగా విని వాటిని తమ వ్యవసాయంలో అమలు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శకుంతల దేవి గోపిక ఏవో రాజకుమార్ పున్నంచందర్ పాల్గొన్నారు గ్రామ సర్పంచ్ మంకని పద్మ ఉపసర్పంచ్ మదే కుమారస్వామి ఆయిల్ షెడ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రభావతి మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు





# రైతు వ్యతిరేక కాంగ్రెస్ విధానాలను ఎండగడదాం.

## మే 6న వరంగల్ రైతు సభను విజయవంతం చేయండి.

## వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ పిలుపు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రైతు సంక్షేమాన్ని విస్మరించి, రైతుల నోట్లో మన్ను కొట్టే విధంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాలను ఎండగట్టేందుకు మే 6వ తేదీన వరంగల్ నగరంలో భారీ స్థాయిలో "రైతు సభ" నిర్వహించనున్నట్లు గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం రాజశ్రీ గార్డెన్‌లో వరంగల్ తూర్పు నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలోని ముఖ్యాంశాలు సమర శంఖం గతంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు డిక్లరేషన్లు ప్రకటించిన వరంగల్ గడ్డపైనే, రైతు పక్షాన బీఆర్ఎస్ పార్టీ సమర శంఖం పూరించనుంది. ఈ వరంగల్ రైతు సదస్సులో బీ ఆర్ఎస్ పార్టీ పక్షాన రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించడం ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం. 2027 సంవత్సరంలో రైతుల సమస్యలపై నిరసన కార్యక్రమాలు 2028 సంవత్సరంలో లక్ష మంది రైతులతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తాం కేటీఆర్ ఈ రైతు సదస్సుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కావున ప్రతి డివిజన్ నుండి రైతులు, పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. పండగ వాతావరణం: రైతు సభకు వెళ్లే క్రమంలో ప్రతి డివిజన్ పండగ వాతావరణం నెలకొల్పి, రైతుల పట్ల బీఆర్ఎస్ పార్టీ అంకితభావాన్ని చాటి చెప్పాలని కోరారు. నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే మోసం. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా వారు నెరవేర్చలేదు. రైతులను నారు పోసిన నుంచి పంట చేతికొచ్చి అమ్మే వరకు ప్రతి దగ్గర మోసపూరిత ధోరణి అవలంబిస్తూన్నది కాంగ్రెస్ ప్రభుత్వం చివరకు యూరియా కోసం చెప్పుల లైను కట్టే దుస్థితికి తీసుకొచ్చిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదే ఆనాటి రోజులను గుర్తు చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ఈనాడు ఆ మాటలను నిజం చేస్తూ కాంగ్రెస్ పాలన అంటే కక్షపూరిత పాలన అనే విధంగా చేసింది కాక ప్రజాపాలన అంటూ 99 రోజుల కార్యక్రమం అంటూ











ఏ ముఖం పెట్టుకొని మళ్ళీ జనాల్లోకి వెళు తున్నారు ఈ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు మొదట రైతులు కష్టాలను తీర్చాలి లేకుంటే ఈనాడు యూరియా కోసం లైన్లో నిలబడ్డ రైతులే రేపు పోలింగ్ బూత్ లో నిలబడి మీకు ఓటుతో బుద్ధి చెప్పడం ఖాయం. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకే ఈ రైతు సదస్సును ప్రతి కార్యకర్త బాధ్యతగా ఈ సభను విజయవంతం చేయాలి" అని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇన్‌చార్జీలు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...ఎమ్మెల్యే జీఎస్సార్..

**జయశంకర్ భూపాలపల్లి.మే 02,(నీలగిరి వార్త)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని దూతపల్లి, ఓడితల, గోపాలపురం, చల్లగరిగే,నవాబుపేట,జడలపేట, అందుకుతండ,నైన్పాక గ్రామాలలో పి.ఎ.సి.ఎస్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ...రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389/- రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు, వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు,కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట డి.ఎం సివిల్ సప్లై అధికారులు, డి.సి.ఓ , ఎమ్మార్వో,ఎంపీడీఓ సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి గారు,రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# పేదింటికి పెళ్ళికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ఎంతో సహకారం.









## మంత్రి కొండా సురేఖ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి నివేదిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం జిల్లా కలెక్టర్ సత్య శారద అధ్యక్షతన శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి జిల్లా అధికారులు ప్రజలకు వివరించారు అలాగే కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సంబంధించిన లబ్ధిదారులకు చెక్కులు అందించారు, ఇందిరమ్మ మహిళా శక్తి సంబంధించి మైనార్టీలకు కుట్టు మిషన్లు మరియు ఇందిరమ్మ చీరలు లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను మరియు సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందించడంలో ప్రజా ప్రభుత్వం ముందుందని అన్ని రంగాలలో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మరింత అందుబాటులో మరిన్ని పథకాలు అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు రాబోయే కాలంలో మరిన్ని నూతన పథకాలు పేదలకు చేరువ చేసే క్రమంలో ప్రజలందరూ ప్రజా ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాలని కోరారు అనంతరం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా అధికారులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ మీసాల ప్రకాష్ కొత్తపల్లి శ్రీనివాస్ స్థానిక కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ కార్పొరేటర్లు పల్లం పద్మరవి, ముష్కమల అరుణసుధాకర్, భోగి సువర్ణ సురేష్ భైరవ ఉమా దామోదర్ యాదవ్ పోషాల పద్మ స్వామి మర్పల్లి రవి, దిడ్డి కుమార్ స్వామి, వాస్కుల బాబు గుండు చందన పూర్ణచందర్, బాలి సురేష్, కావేటి కవిత, పోని స్వర్ణలత భాస్కర్, చింతాకుల అనిల్ లతోపాటు అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు

# సింగరేణి కార్మికులకు, ప్రాంత వాసులకు మెరుగైన సేవలు అందించాలి.


**నీలగిరి వార్త గోదావరిఖని :**

స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్ రామగుండం లో క్యాథలాబ్ ను జనరల్ మేనేజర్ రామగుండం ఏరియా. 1 శ్రీ లలిత్ కుమార్ ఆధ్వర్యంలో సీఎంఓ డాక్టర్ కిరణ్ సారథ్యంలో డైరెక్టర్ ఆపరేషన్ ఎ.యల్.వి సూర్యనారాయణ క్యాథ్‌లాబ్ పురోగతిని పర్యవేక్షించారు. క్యాథలాబ్ ను అతి త్వరగా వారం పది రోజులలో పూర్తిచేసి రామగుండం ప్రాంత వాసులకు కార్మికులకు మెరుగైన చికిత్స అందించాలని వారు కోరారు. ఈ ప్రాజెక్టు గురించి మరియు క్యాథ్‌లాబ్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి మాట్లాడుతూ క్యాథ్‌లాబ్ అనేది గుండె సంబంధిత వ్యాధుహాస్పిటల్‌లో దీని ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ సమయం ఆదా గతంలో గుండెపోటు లేదా తీవ్రమైన గుండె సమస్యలు వస్తే, కార్మికులు మరియు స్థానికులు హైదరాబాద్ లేదా ఇతర నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. ఈ క్రమంలో సమయం వృథా అయ్యేది. ఇప్పుడు స్థానికంగానే చికిత్స అందడం ధారపడినఅద్వర్యంలో అధునాతన యంత్రాలు ఈ ల్యాబ్‌లో అత్యుత్తమ నాణ్యత కలిగిన ఇమేజింగ్ మిషన్లను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. సివిల్ పనులు మరియు మెషినరీ ఇన్‌స్టాలేషన్ వేగంగా జరుగుతున్నాయని దీనిని వారం పది రోజులలో పూర్తిచేసి ప్రారంభిస్తామని తెలిపారు. ఆలాగే నిపుణులైన గుండె వైద్య నిపుణులు ఉండటం వలన ఈ క్యాథ్‌లాబ్ అందుబాటులోకి రావడం వల్ల రామగుండం ఏరియా హాస్పిటల్ కేవలం సాధారణ వైద్యానికే కాకుండా, సూపర్ స్పెషాలిటీ సేవల కేంద్రంగా కూడా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ ఏసీఎంఓ డాక్టర్ బి అంబికా, ఆర్జీ.2 జియం బండి వెంకటయ్య, డివై సియంవో ప్రసన్న కుమార్, డాక్టర్ మద్దిలేటి, వర్క్ షాప్ ఇంజనీర్ నారయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్లలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ కీలక సమావేశం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ రోజు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి హైదరాబాద్‌కు చెందిన మైనార్టీ సీనియర్ నాయకుడు, ఏఐసీసీ సభ్యుడు మరియు సిరిసిల్ల అబ్జర్వర్ మొహమ్మద్ ఫయాజ్ హాజరై నాయకులకు మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి మైనార్టీ వర్గాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాహెబ్ హుసేన్ మాట్లాడుతూ, మైనార్టీ వర్గాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో మైనార్టీ జిల్లా కార్యదర్శి అబ్దుల్ రజాక్ సహా ఇతర నాయకులు పాల్గొని పార్టీ అభివృద్ధి, సభ్యత్వ విస్తరణ, రాబోయే కార్యక్రమాలపై చర్చించారు. నాయకులు పార్టీ శక్తివంతం కోసం సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించారు.




# పారిశుద్ కార్మికులు చేయని పని పక్కన కూరగాయల దుకాణమైన డ్రైనేజీ తీయడం గమనహారం.

కోటగిరి, మే 2, నీలగిరి వార్త ప్రతినిధి.

కోటగిరి మండల కేంద్రంలో మూడు నాలుగు వార్డు మధ్యలో డ్రైనేజీ గ్రామపంచాయతీ సపాయి సిబ్బంది డ్రైనేజీ సక్రమంగా తీయడం లేదని తనకున్న కూరగాయల చిన్నపాటి దుకాణం పక్కన ఉండడంతో తను పారాపట్టి ఏ విధంగా తీయాలో ఆయన చూపించాడు అది వీళ్లకు తీయడం చేతకాదట కోటగిరి గ్రామపంచాయతీ కార్మికుల మేము తీయలేము ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని తిరగబడటం గమన హారం, వారి అశ్రద్ధ వల్ల డేనేజీలు ఎక్కడికి కానీ నిలిచిపోతున్నాయి. కోటగిరి మండలంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులను పాతవారిని మార్చి కొత్తవారినిగా పెట్టి పని చేయించాలని గ్రామ ప్రజలు చాలామంది కోరుకుంటున్నారు మరి పని చేసినా గాని ఆయా వాడల్లో ప్రతి ఇంటి వాళ్ళ ముందల డబ్బులు అడగడం కూడా, వారు పని చేయరు కానీ ప్రతి ఇంటి నుంచి డబ్బులు కావాలి ఎంతోకొంత మల్ల డ్రైనేజీ అదే విధంగా ఉంటుంది వెళ్ళిపోతారు ఏమన్నా పని ఇంతే అని అంటారు పట్టించుకోవాలి ఆయా వార్డుల ప్రజలు తెలియజేశారు.



# గంగిరెద్దుల గూడెంలో కొనసాగుతున్న సమ్మర్ క్యాంప్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగులలో గంగిరెద్దుల గూడెం లోని పిల్లలకోసం ఏర్పాటు చేసిన సమ్మర్ క్యామ్ అహ్లాదకరంగా కొనసాగుతుంది ఈ గూడెం పిల్లలను దత్తత తీసుకుని బడి ఈడు పిల్లందరికి విద్యను అందించడానికి ప్రతి పిల్లవానికి నోట్ పుస్తకాలు పెన్నులు పెన్సిలు సబ్బులు అందించారు ఆటలు ఆడిస్తూ పాటలు పాడిస్తూ వినూతన కార్యక్రమాలతో పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి అన్నారు వారి వెంట ఎగోళం మాదవి యాస నవ్య విద్యార్థులు ఉన్నారు



# బొజ్జపల్లికి చెందిన మహమ్మద్ సిద్ధిక్ పదవ తరగతి విద్యార్థి కి సన్మానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

5 వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గ్రామము బొజ్జపల్లికి చెందిన మహమ్మద్ సిద్ధిక్ ఎస్సార్ ప్రైమ్ కురిక్యాల బ్రాంచ్ స్కూల్లో పదవ తరగతి చదివి 600/579 మార్కులు సాధించి స్కూల్లో మొట్టమొదటి ర్యాంకు మరియు అలాగే గంగాధర మండల టాపర్ గా సాధించినందున సిద్ధిక్ ను ఐదవ వార్డ్ కౌన్సిలర్ లావణ్య వాసాల శ్రీనివాస్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో యువకులు మరియు పెద్దలు గ్రామస్తులు అందరూ పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది.



# నాందేడ్ల భాస్కర్ రావు కు ఘన నివాళి

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

మాజీ సీఎం స్వర్గీయ నాందేడ్ల భాస్కర్ రావు సంస్మరణ సభ శనివారం జూబ్లీహిల్స్ కన్వేన్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా అంబర్పేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ నేతలు ఆర్. లక్ష్మణ్ యాదవ్, పుల్లా నారాయణస్వామి, తొలుపునూరి కృష్ణాగౌడ్, ఎస్.హరినాథ్ రెడ్డి, దిలీప్ కుమార్ నేత, దేవిరెడ్డి విజితారెడ్డి తదితరులు పాల్గొని నాందేడ్ల భాస్కర్ రావు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాస్కర్ రావు కుమారుడు, ఏపీ రాష్ట్ర మంత్రి నాదేండ్ల మనోహర్ రావు కుటుంబ సభ్యులను వారు ఈ సందర్భంగా పరామర్శించారు.



# సమాచార భారతి ఆధ్వర్యంలో నారద మహర్షి జయంతి వేడుకలు.

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ సమాచార భారతి ఆధ్వర్యంలో శనివారం రోజున దేవర్షి నారద మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ ప్రచార ప్రముక్ తడిగొప్పుల శంకరయ్య జి ముందుగా దేవర్ష నారద మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. మే 2 (వైశాఖ జేష్ట కృష్ణ పక్ష ప్రతిపద) న నారద జయంతిని ఆర్ఎస్ఎస్, విశ్వసంవాద కేంద్రం పాత్రికేయుల దినోత్సవం గా జరుపుకుంటుందని తెలిపారు. ముఖ్యంగా ముల్లోకాలను సంచరించి సమాచార వ్యాప్తి కోసం పనిచేసిన మొట్టమొదటి పాత్రికేయుడు నారద మహర్షి అని కొనియాడారు. నారదుడు సమాచారాన్ని ముఖ్యంగా లోక కళ్యాణం కోసం ఒక చోట నుండి మరొక చోటికి చేరవేసేవారని, ఈ నేపథ్యంలో వార్తలను సత్య నిష్ఠతో అందించే పాత్రికేయులకు ఆయనను ఆదర్శంగా భావిస్తారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. ముఖ్యంగా పంచ పరివర్తన్ విషయాలను సమాజంలోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తుందని వివరించారు. అలాగే దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు గీకురిశ్రీనివాస్, వేణుగోపాల్ , గజ్జెల హరికాంత్ లతోపాటు పలువురు ప్రాతికేయలు పాల్గొన్నారు.




# సీనియర్ జర్నలిస్టుకు సన్మానం.

నీలగిరి వార్త

కమాన్ పూర్ మండల సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ ను పలువురు ఘనంగా సన్మానించారు. ఇటీవల ఆయనకు ఘనంగా సన్మానించి చిత్రపటాన్ని బహుక రించారు.. ఇటీవల గోదావరిఖనిలో తార ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంకే రాజేష్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాన్ని అందజేశారు. దీంతో గుండారం గ్రామం చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను శాలువతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు, పిడుగు నరసయ్య, గుండారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్, వార్డు సభ్యుడు దామెర దేవయ్య, కాంగ్రెస్ నాయకులు ముదాం కొమురయ్య ముకుంద శ్రావణ్, వడ్లకొండ శంకరి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు చోరీ చేస్తున్న దొంగ అరెస్ట్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

## 3 లిమోటారుసైకిళ్ల స్వాధీనం

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోడిముంజ గ్రామంలో ఇటీవల జరిగిన వాహన చోరీ కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 3 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.వివరాల్లోకి వెళితే, వేములవాడ ప్రాంతంలో జరుగుతున్న వాహన చోరీలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు గస్తీ మరియు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతను వాహన చోరీలకు పాల్పడినట్టు నిందితుడు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారునిందితుని వివరాలు:దామ పవన్ అలియాస్ పవన్ కళ్యాణ్, నివాసం: గోదావరిఖని.నిందితుడి వద్ద నుండి మొత్తం 3 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతనిని రిమాండ్‌కు తరలించిందిఈ కేసు విచారణలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ రామ్మోహన్, పీసీ తిరుపతి, పీసీ ఇమ్రాన్‌లను సీఐ వీర ప్రసాద్ అభినందించారు.ప్రజలు తమ వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో నిల్వ ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.






# ఘనంగా విద్యానగర్ బస్తీ హిందూ సమ్మేళనం

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది కార్యక్రమాల్లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న హిందూ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున కరీంనగర్ పట్టణంలోని విద్యానగర్ బస్తి (విద్యానగర్, కురుమవాడ , హిందూపురి కాలనీ ) హిందూ సమ్మేళనం కొత్త యాస్వాడలో గల వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీర ధర్మజ మజా స్వామీజీ, ప్రధాన వక్త జిన్నా సత్యనారాయణ రెడ్డి, మహిళా వక్త కంజర్ల శ్రీలత ఉత్సవ సమితి అధ్యక్షులు గోవిందరావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్త జిన్నా సత్యనారాయణ రెడ్డి , మహిళా వక్త కంజర్ల శ్రీలత లు మాట్లాడుతూ మాట్లాడుతూభారతీయ కుటుంబ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శంగా ఉందన్నారు. కుటుంబ వ్యవస్థ సామాజిక సమరసతకు, సంస్కృతికి, ధర్మ బద్ధ జీవనానికి , సామాజిక జీవనానికి నాంది కాబట్టి కుటుంబ వ్యవస్థ ను కాపాడు కోవాలన్నారు. ఆర్ఎస్ఎస్ స్థాపించబడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని భారత దేశ సేవ, సమాజ సేవలో లో కోట్లాది మందికి ప్రేరణగా నిలుస్తుందని, ఆర్ఎస్ఎస్ లోని ఎన్నో సంస్థలు దేశ హితం కోసం, ధర్మ సంస్కృతి , సాంప్రదాయాల పరిరక్షణ కోసం పనిచేస్తూ ముందు కు కొనసాగుతుందన్నారు. . మన సంస్కృతి సంప్రదాయాలుకు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని,మన సంస్కృతిని మన భాషని మన జీవన విలువలని కాపాడుకుంటూ మన యొక్క దేశ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ముఖ్య అతిథి వీరధర్మజ మజా స్వామీజీ మాట్లాడుతూ హిందూత్వము మన కట్టు బొట్టు మన యొక్క పండుగలు మన ఆచార వ్యవహారాల్లో ఉందని, ప్రతి హిందువు భగవద్గీతను మన గోవుని మన దేవాలయాలని కాపాడుకుంటూ మన సంస్కృతిని ముందుకు తీసుకు వెళ్లడానికి కృషి చేయాలి అన్నారు..ఈ సమ్మేళనంలో గోపూజ కార్యక్రమం హనుమాన్ చాలీసా పారాయణము , భజన సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు.



# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవన్న ఎస్సై విజయ్ సింహా రెడ్డి

## సంబంధిత అధికారుల అనుమతులు తప్పనిసరి

అన్నపురెడ్డిపల్లి, మే 2, నిలగిరి వార్త న్యూస్




అన్నపురెడ్డిపల్లి మండలంలో ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం నేపథ్యంలో, దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు,అనుమతి లేకుండా ఇసుక తవ్వకం లేదా రవాణా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఇసుక రవాణా చేయదలచిన వారు తప్పనిసరిగా సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు,ఇందిరమ్మ ఇళ్లు సహా ఏ ప్రభుత్వ నిర్మాణ పనులకైనా సంబంధిత శాఖల అనుమతి తప్పనిసరిగా ఉండాలని తెలియజేశారు, అనుమతి లేకుండా ఇసుక తరలించడం నిషేధమని స్పష్టం చేశారు,అక్రమ రవాణాలో పట్టుబడిన వాహనాలను స్వాధీనం చేసుకొని న్యాయ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# పదో తరగతి పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణతతో ప్రభంజనం.

## సృష్టించిన ఏవీవీ ఉన్నత పాఠశాల విద్యార్థులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక ఏవీవీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల నుండి 48 మంది విద్యార్థులు హాజరవగా 48 మంది కూడా పాస్ అయి సాధించిన 100% ఫలితాలలో 10 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారని తెలుపుతూ అంతే కాకుండా 552 మార్కులతో మొదటి స్థానంలో నిలిచిన ఇరువురు విద్యార్థులు షేక్ అబ్రార్ అహమద్ శ్రీ నిఖిల అలాగే 550 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన యు సిద్ధార్థ లను పాఠశాల యాజమాన్య కార్యదర్శి డాక్టర్ చందా విజయ్ కుమార్, శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, ప్రిన్సిపాల్ డా భుజేందర్ రెడ్డి, విద్యా సలహాదారులు వాసుదేవులు, ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ సంకతాల సంజీవ తదితరులు పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ బృందం సంధ్యారాణి, నవీన్, వాసంతి, భాగ్యలక్ష్మి, మహేంద్రనాథ్, నరసింహారెడ్డి, భాస్కర్, రాజశేఖర్, శ్రీకాంత్, రాజేశ్వరి తదితరులు అభినందిస్తూ వీరు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.




# కిరిడిలో పంచాయతీ భవన నిర్మాణానికి అడ్డంకి -- సర్పంచ్ ఫిర్యాదుపై చర్యలు శూన్యమన్న డీవైఎఫ్ఐ

నీలగిరి వార్త



కిరిడి గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి పోల్స్ వేస్తే కొంతమంది అభివృద్ధికి అడ్డం పడుతున్నారని, ఈ విషయమై వాంకిడి ఎస్ఐకి గ్రామ పంచాయతీ సర్పంచ్ సెడ్మకే అమృత ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ స్థలంలో గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి పోల్స్ ఏర్పాటు చేసిన వెంటనే కొందరు వ్యక్తులు వాటిని తొలగించి, సర్పంచ్‌పై దురుసుగా ప్రవర్తించారని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై వాంకిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఫిర్యాదును ధిక్కరిస్తున్నారని, ఫిర్యాదు చేసిన వ్యక్తిపైనే ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వ స్థలంలో అభివృద్ధి పనులకు అడ్డుపడడం, ప్రజాప్రతినిధులపై దౌర్జన్యం చేయడం సరికాదని, ఇది ప్రభుత్వాన్ని, గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడమేనని కార్తీక్ అన్నారు. వెంటనే పోల్స్ తొలగించి అభివృద్ధికి అడ్డుపడిన వారిపై, సర్పంచ్‌పై దురుసుగా ప్రవర్తించిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ తరపున డిమాండ్ చేశారు.పోలీసులు చట్టాన్ని పాటించకుండా బాధితులకే ఇబ్బందులు సృష్టిస్తే ఊరుకునేది లేదని, అభివృద్ధిని అడ్డుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

# మీ వెంటే మేమున్నాం.. మీ కష్టాలను తీరుస్తాం!





## బోదులబండ ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి అభయం

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో మీ కష్టాలను వినేందుకు, మీ కన్నీళ్లు తుడిచేందుకే ప్రభుత్వం మీ గడప వద్దకు వచ్చింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు మేము విశ్రమించం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. శనివారం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన పాల్గొని, జనంతో నేరుగా మమేకమయ్యారు.అర్హతే ప్రామాణికం.. రాజకీయాలకు అతీతంఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పదేళ్లుగా సామాన్యులు పడుతున్న ఇబ్బందులను గమనించే తమ ప్రభుత్వం 'ప్రజల వద్దకే పాలన'ను తీసుకువచ్చిందని చెప్పారు. "రాజకీయాలకు అతీతంగా, కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మే నెలాఖరులో రెండో దశ మంజూరు చేస్తాం. ప్రతి సోమవారం నిధులు విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తాం" అని స్పష్టం చేశారు.భూ సమస్యలకు చరమగీతంభూ సమస్యల ద్వారా రైతులు పడుతున్న ఇబ్బందులను రాబోయే రెండు నెలల్లో పరిష్కరించి, రైతులకు మేలు చేకూరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ దివాకర్‌తో కలిసి మంత్రి గంటల తరబడి ప్రజల మధ్యే ఉండి వందలాది మంది ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రతి వారం దీనిపై సమీక్ష నిర్వహిస్తామని మంత్రి పేర్కొన్నారు...

# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు.

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మెడికల్ విద్యకు సంబంధించి రేపు జరిగే నీట్ ప్రవేశ సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 దీఛీూా (144 సెక్షన్)అమలు చేయనున్నట్లు తెలిపారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 11 పరీక్ష కేంద్రాల్లో( హన్మకొండ 04,వరంగల్ 02, కాజీపేట 3,జనగామ 2 వున్నాయి ) రేపు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించబడుతుందని . పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 03-05-26 ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు మూసివేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు




# మత్తును చిత్తు చేద్దాం డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కదం తొక్కిన హనుమకొండ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా 'సే నో టు డ్రగ్స్' నినాదంతో హనుమకొండలో శనివారం భారీ అవగాహన ర్యాలీ హోరెత్తింది. అదాలత్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ఉత్సాహంగా సాగిన ఈ ప్రదర్శనను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ జెండా ఊపి ప్రారంభించారు. యువత మత్తు మహమ్మారికి పూర్తిగా దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చిన ఉన్నతాధికారులు, అక్కడికక్కడే భారీ మానవహారం ఏర్పాటుచేసి డ్రగ్స్ నిర్మూలనపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ధార కవిత, అదనపు డీసీపీ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డీడబ్ల్యూఓ విశ్వజతో పాటు పోలీసు, ఎక్సైజ్ సిబ్బంది, ఆశా వర్కర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఈగల్ టీం సభ్యులు విశేషంగా పాల్గొని మత్తు రహిత సమాజ సాధనకు ముక్తకంఠంతో గొంతుకలిపారు.



# చింతల్ బస్తీలో హిందూ ధర్మ సమ్మేళనం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

చింతల్ బస్తీలోని శ్రీ భక్త హనుమాన్ దేవస్థానం ప్రాంగణంలో హిందూ ధర్మ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూజ్య బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యనంద స్వామి , అలాగే వక్తలు పాశం రాజిరెడ్డి మహానగర్ ప్రచార ప్రాముఖ్, పోకల జ్యోతిర్మయి వరంగల్ విభాగ్ కార్యావాహిక పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

భారత దేశం పుణ్య భూమి, ఈ పుడమిలో పుట్టిన ప్రతి వ్యక్తి హిందువుగా జ్ఞాన వంతులుగా ఉన్నారు. దేశ సంరక్షణ కోరకు హిందూ కుటుంబాల ధర్మ మార్గంలో నడవడంలో ముందు ఉండాలి అని ప్రతి హిందువు పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ వస్తు వినియోగం, పౌర నియమావలీ పాటించాలని తెలిపారు.అనంతరం హిందూ ధర్మ సమ్మేళనంలో సాంస్కృతిక సాంప్రదాయ కళ కార్యక్రమాలు నిర్వహించి, మహిళలకు పూజ చేసినటువంటి గాజులు, కుంకుమ అందజేశారు. పూజ అనంతరం మహా అన్నదాన వితరణ నిర్వచడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ భక్త హనుమాన్ దేవస్థానం ముత్యాలమ్మ ఆలయం గుడి కమిటీ సభ్యులు, చింతల్ హిందూ ధర్మ సమ్మేళనం సమితి సభ్యులు ప్రాంత ప్రముకులు, ప్రాంత ముఖ్య పెద్దలు హిందూ బంధువులందరు, ప్రజలు పాల్గొన్నారు.






# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీజీపీ సివి ఆనంద్ ను కలిసిన.

## వరంగల్ గ్రేటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హైదరాబాదులో డీజీపీ కార్యాలయంలో నూతనంగా వచ్చిన డీజీపీ సివి ఆనంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి గోల్డ్ పూతతో తయారుచేసిన క్రికెట్ బ్యాటను డీజీపీ కి అందజేసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి సంజీవరావు శ్రీనివాస్ బొల్లం మధు పాల్గొన్నారు..



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.





**రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది.**

**ప్రభుత్వ పాఠశాలల్లోనే విలువలతో కూడిన నాణ్యమైన విద్య లభిస్తుంది.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పరకాల నియోజకవర్గ స్థాయి సమావేశం లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని మహాదేవ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పరకాల నియోజకవర్గ స్థాయి సమావేశం లో వరంగల్ ఎంపీ కడియం కావ్య ,జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యుత్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సహచర మంత్రివర్గ కృషితో రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంశాల వారీగా చేసిన, చేయబోతున్న పనులను విస్తృతంగా ప్రచారం చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ప్రధానంగా విద్య, వైద్యం వంటి అంశాలపై ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి ఉపాధి పెంపొందడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వల్ల ప్రజలు మోసపోయారని, వాస్తవాలు తెలుసుకోండి, మాయమాటలు నమ్మకండి అని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక రైతులకు ఏకకాలంలో రైతు రుణమాఫీ చేశామని, రైతు భరోసా, రైతు బీమా ఇచ్చి రైతులను ఆదుకున్నామన్నమని, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని తెలిపారు. సన్న వడ్లకు 500 రూ బోనస్ చెల్లింపు, సబ్సిడీ విత్తనాలను అందిస్తున్నామన్నారు. దేశంలోనే సన్న బియ్యం పేదలకు అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూ గ్యాస్ సిలిండర్, చదువుకునే విద్యార్థులకు ఆరోగ్యంగా పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదల చిరకాల కోరిక నెరవేరిందని అన్నారు. ఇందిరమ్మ చీరల ద్వారా మహిళల ఆత్మగౌరవాన్ని పెంచామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని, ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్న అన్నారు. త్వరలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభిస్తామని, పట్టణానికి ఏటీసీ సెంటర్, నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు చేపట్టామన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి పరకాల ఇందిర మహిళ డైరీ ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంగన్వాడి చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు.

# తుమ్మిడిహెట్టిపై ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి -- సీపీఎం నేత రవికుమార్

నీలగిరి వార్త , ఆసిఫాబాద్, మే 2, 2026:

జిల్లాకు ప్రాణాధారమైన తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుపై ప్రజల అనుమానాలను నివృత్తి చేసి పనులు ప్రారంభించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారి రవికుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని చత్రపతి భవన్‌లో జిల్లా కార్యదర్శి కూశన, రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపాల్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి ముందడుగు వేయడం ఆహ్వానించదగ్గదన్నారు. అయితే ఈనెల 7న సీఎం పర్యటన కంటే ముందుగా ప్రాజెక్టు నిర్మాణంపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. ప్రాజెక్టు ఎత్తు 150 అడుగులకు పెంచడంతో సాగు భూమి పెరిగే అవకాశం ఉంటుందని, అయితే 148 నుంచి 150 అడుగులకు పెంచడానికి మహారాష్ట్ర ప్రభుత్వ అనుమతి తెప్పించాల్సిన బాధ్యత సిర్పూర్ ఎమ్మెల్యేతో పాటు ఆదిలాబాద్ ఎంపీ, రాష్ట్రానికి చెందిన కేంద్రహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి ?1000 కోట్లు ఖర్చవుతుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసిందని, దానిని రెండు విడతల్లో మంజూరు చేసి నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. గత రెండు బడ్జెట్లలో అరకొరగా నిధులు కేటాయించారని, ఇలా చేస్తే ప్రాజెక్టు నిర్మాణానికి 20 సంవత్సరాలకు పైగా పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నీటిని గ్రావిటీ ద్వారా లేదా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మళ్లిస్తారా అనే అంశాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. మొక్కుబడిగా ప్రాజెక్టును ప్రారంభించకుండా నిర్మాణం పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల అనుమానాలను నివృత్తి చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరించాలని కోరారు. జిల్లా పర్యటనకు వచ్చే ముఖ్యమంత్రిని కలిసే అవకాశం తమకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రీయింబర్స్మెంట్లో సర్కార్ తెచ్చిన జీవో 7ను,సర్కార్ బకాయిలు ఇచ్చేధాక విద్యార్థులే ఫీజులు కట్టాలన్న కోర్టు తీర్పును పున:పరిశీలన చేయాలని విజ్ఞప్తి!

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**యధావిధిగా ఫీజు రీయింబర్స్మెంట్ యాజమాన్యాలకే చెల్లించి ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థులకు వారి తల్లితండ్రులకు,యాజమాన్యాలకు "భరోసా" కల్పించాలి!**

**సర్కార్ జీవో 7తో బంగారు భవిష్యత్తుకు ఆటంకాలు**

**పొలాస నరేందర్ ఇంచార్జ్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ పథకం విధానంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేస్తూ,జీవో నెంబర్ 7 ను విడుదల చేయడం జరిగిందని,ఈ జీవో ద్వార ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ, దివ్యంగ వర్గాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు నేరుగా బ్యాంక్ ఖాతాలో వారి పేరున విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం డబ్బులు జమచేయబడుతాయని, కాలేజీలకు నేరుగా చెల్లింపులు చేయకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా,ప్రభుత్వం విద్యార్థుల పేరిట జమ చేసిన డబ్బులను విద్యార్థులే సంబంధిత కాలేజీలకు ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని, విద్యార్థులు అర్హత నిర్ధారణ , టోకెన్ జారివంటి ప్రక్రియ పూర్తయిన తర్వాతే ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాలు విడుదల చేస్తామని ప్రభుత్వం వెల్లడించడంతో ప్రభుత్వ నిర్ణయం ప్రైవేటు కాలేజీ యాజమాన్యాల్లో,విద్యార్థుల్లో,వారి తల్లి తండ్రుల్లో ఆందోళన మొదలైందని పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ మాట్లాడుతూ అన్నారు.

సర్కార్ జీవో 7తో ఆర్థిక నిర్వహణలో స్థిరత్వం తగ్గి, అనిశ్చితి పెరుగుతోందనీ కళాశాలల యాజమాన్యాలు ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, అలాగే ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపులు ఆలస్యమైతే ఎవరిని సంప్రదించాలని, సరియైన సమయంలో ఫీజులు కట్టలేక పోతే యాజమాన్యాలు పలు ఇబ్బందులకు గురిచేస్తారని, విద్యకు పలు ఆటంకాలు కలుగునని విద్యార్థులు వారి తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారని నరేందర్ అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పాలసీ ఉద్దేశ్యం సానుకూలమైనప్పటికి జీవో 7 తో కళాశాల యాజమాన్యాలు,విద్యార్థులు పలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని నరేందర్ అన్నారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ లో ప్రభుత్వం వద్ద ఏమాత్రం జాప్యం జరిగిన,ప్రభుత్వం డబ్బు విడుదల చేసినప్పటికీ అది విద్యార్థుల ఖాతాల్లో చేరే వరకు ఉండే ప్రక్రియలో జరిగే ఆలస్యంతో కాలేజీ యాజమాన్యాల, విద్యార్థుల మధ్య సమస్యలు తలెత్తే





అవకాశం ఉన్నదని, ప్రభుత్వాలు, బ్యాంకులు, విద్యాసంస్థలు ఈ మూడు వ్యవస్థలు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని, ఎక్కడ తేడా వచ్చిన నష్టపోయేది విద్యార్థులే అయినందున, ప్రభుత్వం తెచ్చిన జీవో 7ను , ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించేవరకు విద్యార్థులే వచ్చే ఏడాది నుండి ఫీజులు కళాశాలల యాజమాన్యాలకు చెల్లించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు పున:పరిశీలన చేసి ఉపసంహరించుకోవాలని, యధావిధిగా ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలు మొత్తం కళాశాల యాజమాన్యాలకే చెల్లించాలని, విద్యాశాఖ మంత్రిగా ఉన్న సిఎం రేవంత్ రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, వికలాంగులకు నాణ్యమైన విద్యను అందించాలని సుమారు 10,000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించి,14 లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని కళాశాల యాజమాన్యాల్లో, విద్యార్థుల్లో, వారి తల్లి తండ్రుల్లో "భరోసా" కల్పించాలని రాష్ట్ర బీసీ నేత పొలాస నరేందర్ సిఎం రేవంత్ రెడ్డి ని కోరారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న సుడా చైర్మన్

జగిత్యాల జిల్లా ప్రతినిధి : నీలగిరి వార్త మే 02 :

జగిత్యాల జిల్లా ధర్మపురిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానమునకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా వచ్చి శనివారం స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థాన సాంప్రదాయం ప్రకారం మేళ తాళాలతో అర్చకులు, వేదపండితులు స్వాగతం పలికి, ఆశీర్వచనం అందజేసి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారి శేష వస్త్రంతో సుడా చైర్మన్ ను ఆలయ సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్ జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ , ముఖ్య అర్చకులు చిలక ముక్కు రమణయ్య , అర్చకులు నంబి నరసింహమూర్తి, సిబ్బంది, పాల్గొన్నారు.





# దొరికిన సెల్ ఫోన్ ను పోలీసులకు అప్పగించిన యువకుడు

**-ఏల్పుల సామ్రాట్ నిజాయితీని అభినందించిన పోలీసులు**

మంథని ప్రతినిధి, నీలగిరి వార్త, మే 02:

మంథని పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన చెందిన ఏల్పుల సామ్రాట్ అనే యువకుడు తన నిజాయితీని చాటుకుని అందరి ప్రశంసలు అందుకున్నాడు. పట్టణంలో 3వార్డ్ పరిధిలో శనివారం రోడ్డు పైన సెల్ ఫోన్ పడిపోయి ఉంది స్కూటీపై అటుగా వెళ్తున్న సామ్రాట్ కు ఫోన్ కనబడగా దానిని స్వాధీనం చేసుకుని మానవతా దృక్పథంతో వెంటనే మంథని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ పార్వతి మల్లయ్య గౌడ్ కు అప్పగించాడు. సుమారు రూ.20 వేల విలువైన సెల్ ఫోన్ ను స్వార్థపరంగా వినియోగించుకోకుండా పోలీసులకు అప్పగించిన ఏల్పుల సామ్రాట్ ను ఏఎస్ఐ మల్లయ్య గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి నిజాయితీ గల వ్యక్తులు సమాజంలో ఉండటం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. పోలీసులు ఆ ఫోన్ యజమానిని కరీంనగర్ కు చెందిన సలీమ్ గా గుర్తించి ఆ ఫోన్ ను తిరిగి అప్పగించారు.



# ఆర్ బి వి ఆర్ ఆర్ వర్ధంతి వేడుకలు

**కరీంనగర్ మే 02 నీలగిరి వార్త,**

రాజా బహదూర్ వెంకట రామ్ రెడ్డి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి. పోలీస్ కొత్వాల్ స్వర్గీయ రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి 73వ వర్ధంతి సందర్భంగా... నేడు కరీంనగర్ జిల్లా కేంద్రం లోని శ్రీరాజా రాజేశ్వర డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న వారి విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు నరహరి జగ్గారెడ్డి, సెక్రటరీ బండ గోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్ రెడ్డి లు ముఖ్య అతిథిలుగా హాజరై వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆశయాల్ని కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ... నిజాం కాలం లో హైదరాబాద్ సంస్థానము లో కొత్వాల్ గా పని చేశారని వారు పదవీ విరమణ అనంతరం హైద్రాబాద్ లో వసతి గృహం ఏర్పాటు చేసి విద్యార్థులు చదువుకు నేందుకు ఎంతగానో కృషి చేశారని... వారి ఆశయాల కనుగుణంగా నే కరీంనగర్ లో ఆర్ బి వి ఆర్ బి ఈ డి కళాశాల స్థాపించి విద్యార్థులకి విద్యనందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం బి ఈ డి కళాశాల లో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం బాధ్యులు రెడ్డి కుల బంధువులు, కళాశాల ఆచార్యులు. తదితరులు పాల్గొన్నారు.






# గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో కమాన్ పూర్ అట్లెట్.

**కమాన్ పూర్ నీలగిరి వార్త, మే 2.**



కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ అథ్లెట్ నల్లవెల్లి ఆనందిని గ్రీన్ చాలెంజ్ లో పాల్గొన్నారు.గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా జూబ్లీహిల్స్ పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ వాస్తవ్యురాలు అథ్లెటిక్స్ గోల్డ్ మెడలిస్ట్, సౌత్ జోన్ జూనియర్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ నల్లవెల్లి ఆనంది మొక్కలను నాటారు. ఆనంది మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమం అనేది ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. మాలాంటి యంగ్ జనరేషన్ కి మీరు ఇచ్చే పెద్ద ఆస్థి మంచి వాతావరణం అన్నారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలాని కోరడం జరిగింది. క్రీడా రంగంలో రానించాలి అంటే మనసు ఉల్లాసంగా, ప్రశాంతంగా ఉండాలని అలా ఉండాలంటే మంచి వాతావరణం, ప్రకృతి ఉండాలే మనం పని చెయ్యాలి అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం లో భాగస్వామ్యం చేసినందుకు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.




# ఇకపై ఆసిఫాబాద్ ఆర్డీఓ కార్యాలయం

**నీలగిరి వార్త, ఆసిఫాబాద్, మే 2:**

జిల్లా పాలనాధికారి కార్యాలయంలో నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ రెవెన్యూ డివిజన్ స్థాయికి విస్తరించారు. ఇక నుంచి ప్రతి సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తారని రాజస్వ మండలాధికారి ప్రకటించారు. ఆర్డీఓ అధ్యక్షతన డివిజన్ స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం!

రెస్టారెంట్లో, హోటల్స్ లో నాసిరకం వంటలు.
వినియోగ దారుల ఆరోగ్యానికి ముప్పు.
రోడ్డు పక్కన బిర్యాని సెంటర్లు.
అపరిశుభ్రత వంటశాలలు,
తనిఖీలు పేరుకే జరిమానులతో
సరిపెట్టుకుంటున్నారు.
యజమానులకు ధనార్జనే ముఖ్యం.
"99 " రూపాయలకే బిర్యానీ.

**నీలగిరి వార్త,,గోదావరిఖని:**

రామగుండం కార్పొరేషన్ పరిధిలో రెస్టారెంట్లు, హోటల్స్ యజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నగరంలో హోటల్,రెస్టారెంట్లు నాణ్యత లో లోపాలు, అపరిశుభ్రత పెరిగి ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హోటల్స్, రెస్టారెంట్ పై తగిన చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కాసుల కోసం కొంతమంది యజమాన్యాలు నాణ్యతలేని ఆహార పదార్థాలను వినియోగ దారులకు అందిస్తూ స్థానిక ప్రజల ఆరోగ్యంతో చెలకాటమాడుతున్నారు. నగరంలోని హోటల్స్, రెస్టారెంట్లు అపరిశుభ్రంగా ఉండడం, కుళ్ళిన కూరగాయలు, నాసిరకము నూనెలు , వినియోగిస్తున్నారని అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆహారంలో పురుగులు, ఫుడ్ పాయిజనింగ్, టైఫా యిడ్, గ్యాస్ట్రో వంటి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. సంబంధిత అధికారులు, కార్పొరేషన్ అధికారులు అప్పుడప్పుడు తూ,తూ మంత్రముగా తనిఖీలు నిర్వ హించి, కేవలము జరిమానాలతో సరిపె ట్టడం మూలంగా యజమాన్యాలలో ఎలాంటి మార్పు రావడం లేదు స్థానిక సంబంధిత అధికారులు ఇలాంటి రెస్టారెంట్స్, హోటల్స్ పై తగిన చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యం కాపాడే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు అనుకుంటున్నారు.

## "99" రూపాయలకే బిర్యానీ.

రామగుండం కార్పొరేషన్ పరిధిలో బిర్యానీ సెంటర్లు ఇష్టారాజ్యంగా రోడ్డు పక్కన, వీధి వీధినా "99 "రూపాయలకే బిర్యానీ అంటూ ఇష్టం వచ్చినట్టుగా బిర్యాని సెంటర్లు ఏర్పడుతున్నాయి. ఇలాంటి రోడ్డు పక్కన బిర్యాని సెంటర్లకు నాసిరకం బిర్యానీ తో పాటు, కుళ్లిపోయిన చికెన్లు, చనిపోయిన చికెన్ మాంసాలతో బిర్యాని అమ్ముతున్నారని స్థానికులు అంటున్నారు. ఇలాంటి బిర్యానీ సెంటర్లు తో స్థానిక ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని కొందరు అంటున్నారు. సంబంధిత అధికారులు



పుట్టగొడుగుల్లా వెలిసిన బిర్యాని సెంటర్ల పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## రెస్టారెంట్, హోటల్స్ లో వంటశాలలో అపరిశుభ్రత

నగరంలోని పలు హోటల్స్ లోనూ రెస్టారెంట్ లోను వంటశాల పరిస్థితి అత్యంత దారుణంగా తయారయింది . కుళ్లిన కూరగాయలు, నిలువ ఉంచిన మాంసము, నాణ్యత లేని నూనెలు ఇష్టానుసారంగా వాడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. రెస్టారెంట్, హోటల్ యజమాన్యాలు ధనార్ధన ధ్యేయంగా ప్రజలకు ఇలాంటి ఆహారం అందించడం వలన ప్రజలకు టైఫాయిడ్, గ్యాస్ట్రో సంబంధించిన వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయని సానికులు అనుకుంటున్నారు.

## పట్టించుకోని సంబంధిత అధికారులు.

రామగుండం కార్పొరేషన్ పరిధిలో హోటల్స్, రెస్టారెంట్లో, రోడ్డు ఇరువైపులా పుట్టగొడుగుల్లా వెలిసిన బిర్యాని సెంటర్ లపై సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా సంబంధిత అధికారులు హోటల్స్ రెస్టారెంట్లలో, యజమాన్యాలపై చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిన బాధ్యత సంబంధిత అధికారులకు ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో పెద్దపెల్లి జిల్లా ముందంజ





## - ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

**పెద్దపల్లి ప్రతినిధి, నీలగిరి వార్త,**

సంక్షేమ అభివృద్ధి కార్యక్రమా ల అమలులో పెద్దపెల్లి జిల్లా ముందంజలో ఉందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు తెలిపారు. మండలంలోని బందంపల్లి స్వరూప గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి రామ్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో పూర్తి స్థాయిలో అమలవుతున్నాయని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచి 4 అవార్డులు సాధించిందని, ఓపీ సంఖ్య 280 నుండి 900కు, ప్రసవాలు 40 నుండి 250కు పెరిగినట్లు పేర్కొన్నారు. కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణం వేగంగా జరుగుతోందని, ఎంఆర్ స్కాన్, సీటీ స్కాన్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సేవలు ఉచితంగా అందిస్తున్నామని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చయ్యే చికిత్సను ఇక్కడ ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇతర ప్రాంతాల ప్రజలు కూడా పెద్దపల్లి ఆసుపత్రికి వస్తున్నారని చెప్పారు. నవజాత శిశు సంరక్షణ కేంద్రం, డయాల సిస్, కార్డియాలజీ, 2డి ఎకో వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మ హిళల సాధికారతకు ప్రభు త్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, వడ్డీరహిత రుణాలు, వ్యాపార అవకాశా లు కల్పిస్తున్నామని చెప్పారు. ధా న్యం కొనుగోలులో ఎలాంటి కోతలు లేకుండా 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. రైతులు పంట మార్పుపై దృష్టి పెట్టాలని, వరి, మొక్కజొన్నలతో పాటు ఇతర పంటలను కూడా పండించాలని సూచించారు. మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం రైతులకు మద్దతు ఇస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభు త్వ మార్గదర్శకాల మేరకు 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్‌లో సన్న బియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరిం చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇందిర మ్మ ఇళ్ల పథకంలో వచ్చిన సమస్యలను పరిష్కరించామ ని తెలిపారు. ప్రతి సోమవారం పురోగతికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ నెల 6న వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు, సుమారు 100 కంపెనీలు పాల్గొని 2 వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు ఈ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలుపై ఎలాంటి అపోహలు అవసరం లేదని, ప్రస్తుతం కొనుగోలు వేగవం తంగా జరుగుతోందని తెలిపా రు. వేడి తీవ్రత కారణంగా హమాలి సమస్యలు ఉన్నప్ప టికీ రైతులు సహకరించాలని, నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించా రు. డీజిల్, పెట్రోల్ కొరతపై వస్తున్న వదంతులు అసత్య మని, జిల్లాలో తగినంత నిల్వలు ఉన్నాయని తెలిపా రు. ప్రతిరోజూ స్టాక్‌లను పర్యవేక్షిస్తూ, ప్రతి పెట్రోల్ బంక్‌పై నిఘా ఉంచినట్లు చెప్పారు. ప్రజలు అవసరానికి సరిపడా మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల య చైర్మన్ నానయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్, ఆర్డీఓ బి. గంగయ్య, జిల్లా అధికారులు, ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మిడిహెట్టి బరాజ్ ప్రాంతానికి సీఎం పర్యటన -- లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయండి కలెక్టర్ హరిత ఆదేశం

**నీలగిరి వార్త,, ఆసిఫాబాద్, మే 2, 2026**

: కౌటాల మండలం తుమ్మిడిహెట్టి గ్రామం వద్ద ప్రాణహిత నదిపై బరాజ్ నిర్మాణ ప్రాంతాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు త్వరలో సందర్శించే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయి ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఎస్పీ నితికా పంత్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మార్మాట్, ఎం. డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆర్డీఓ లోకేశ్వర్ రావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెలిపాడ్, బారికేడ్లు, వేదిక, వీఐపీ, వీవీఐపీ గ్యాలరీ, అధికారుల పాసులు, మీడియా పాసులు, పారిశుధ్య పనులు, తాగునీరు, వీఐపీ, వీవీఐపీలకు అల్పాహారం, భోజనాలు, ప్రజలకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వేదిక అలంకరణ, మెడికల్ సిబ్బందితో క్యాంపులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయంగా జనరేటర్ అందుబాటులో ఉంచాలని, పర్యటనలో ఎలాంటి లోపాలు జరగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు

